# హైదరాబాద్‌లో అసఫ్‌జాహీ రాజ్యాన్ని ఎప్పుడు స్థాపించారు?

## గ్రూప్-డి ప్రత్యేకం
## చరిత్ర



1. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ముల్క్ అంటే దేశం అని అర్థం. గైర్ ముల్కీ అంటే దేశస్థుడు, స్థానికుడు అని అర్థం
2. ముల్కీ అంటే దేశం వెలుపలి నుంచి వచ్చిన వాడు, స్థానికేతరుడు అని అర్థం
3. ముల్కీ-నాన్ ముల్కీల సమస్య బహమనీల కాలం నుంచి ఉండేది.
పై వాక్యాల్లో ఏది సరైనది/ సరైనవి?
ఎ. 2 బి. 2, 3
సి. 3 డి. 1, 2, 3
**జవాబు : సి**

**వివరణ :**
- ముల్క్ అంటే దేశం అని అర్థం, ముల్కీ అంటే దేశస్థుడు, స్థానికుడు అని అర్థం.
- గైర్ ముల్కీ లేదా నాన్ ముల్కీ అంటే దేశం వెలుపలి నుంచి వచ్చినవాడు, స్థానికేతరుడు అని అర్థం
- ముల్కీ-నాన్ ముల్కీల సమస్య బహమనీల కాలం నుంచి ఉంది.

2. **కుతుబ్‌షాహీలకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించి సరైనది గుర్తించండి.**
ఎ. టావెర్నియర్ ప్రకారం హైదరాబాద్ నగరంలో ఇరవై వేల మంది వేశ్యలు ఉండేవారు
బి. భూ శిస్తు వసూలును వేలం వేసేవారు
సి. పురానాపూల్ అనేది లండన్‌లోని ఒక వంతెన నమూనా
డి. భద్రాచలంలో రామాలయం కోసం అబుల్ హసన్ తానీషా మూడు గ్రామాలను కేటాయించాడు.
ఎ. బి, సి బి. ఎ, బి, సి
సి. ఎ, బి, డి డి. ఎ, బి
**జవాబు : బి**

**వివరణ – కుతుబ్‌షాహీ శకం**
- గోల్కొండ రాజ్యంలో దాదాపు 20 వేల మంది వేశ్యలు ఉన్నారని టావెర్నియర్ పేర్కొన్నాడు.
- వీళ్లు శిస్తు చెల్లించే వారు దీంతో వీరు రాజ్యానికి ఒక ఆదాయ వనరుగా మారారు. కాబట్టి ప్రకటన 1 సరైనది. గోల్కొండ సమాజంలో వేశ్యలకు కొంత హోదా ఉండేది.
- పన్ను వసూలు, భూమి ఆదాయం పొలాల వేలం ద్వారా సేకరించేవారు. అత్యధిక వేలం పాడిన వారికి ఆ ప్రాంతాల అధికారం దక్కేది. కాబట్టి ప్రకటన 2 సరైనది
- భాగమతితో ప్రేమలో ఉన్న తన కుమారుడు మహమ్మద్ కులీకుతుబ్ షా కోసం సుల్తాన్ ఇబ్రహీం కులీ కుతుబ్ షా పురానాపూల్ నిర్మించాడు.
- అబుల్ హసన్ కుతుబ్ షాను అబుల్ హసన్ తానీషా అని కూడా పిలిచేవారు.

**అబుల్ హసన్ తానీషా విరాళాలు :**
- కూచిపూడి భాగవతీ – కూచిపూడి అగ్రహారాలు
- భద్రాచలంలోని రామాలయం – శంకరగిరి, పాల్వంచ, భద్రాచలం గ్రామాలు.
ప్రకటన 4 సరైనది.

3. **కుతుబ్‌షాహీ రాజు అబుల్ హసన్ తానీషా ఎవరిని పేష్కార్ , మహామంత్రిగా నియమించాడు ?**
ఎ. అక్కన్న – మాదన్న
బి. రామయ్య – కృష్ణయ్య
సి. వెంకయ్య – లింగయ్య
డి. శ్రీనివాసులు – సుబ్బారావు
**జవాబు : ఎ**

**వివరణ –**
- బహమనీ సామ్రాజ్య విచ్ఛిన్నంలో భాగంలో ఏర్పడిన కుతుబ్‌షాహీ సామ్రాజ్య స్థాపకుడు అయిన కులీ కుతుబ్‌షా కూడా ఒక అఫాఖీ అయితే ఇతను బహమనీ సామ్రాజ్య విచ్ఛిన్న అనుభవంతో స్థానిక దక్కనీలకే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చాడు. వీరు స్థానికులకే ఎక్కువ ఉద్యోగాలిచ్చి, స్థానిక భాష అయిన తెలుగును ప్రోత్సహించారు. కుతుబ్‌షాహీ రాజు అబుల్ హసన్ తానీషా తెలుగువారైన అక్కన్న-పేష్కార్‌గా, మాదన్నను-మహామంత్రి వంటి ఉన్నత పదవుల్లో నియమించారు. కుతుబ్‌షాహీలు స్థానిక భాష, సంస్కృతులను గౌరవించడం, స్థానికులకే అధిక ఉద్యోగాలివ్వడం వల్ల వీరికాలంలో ముల్కీ సమస్యలు తలెత్తలేదు.

4. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 5వ నిజాం అఫ్జల్ ఉద్దౌలా కాలంలో ముల్కీ సమస్య తలెత్తి ఉద్యమాలు ప్రారంభమయ్యాయి
2. 1724లో నిజాం ఉల్ ముల్క్ హైదరాబాద్‌లో అసఫ్‌జాహీ రాజ్యాన్ని స్థాపించాడు.
3. అసఫ్‌జాహీల కాలంలో ముల్కీ, నాన్ ముల్కీల వివాదాలు రెండు దశలుగా జరిగాయి
పై వాక్యాల్లో సరైనది/ సరైనవి?
ఎ. 1, 2 బి. 2, 3
సి. 1, 3 డి. 1, 2, 3
**జవాబు : ఎ**

**వివరణ –**
- 1724లో నిజాం ఉల్ ముల్క్ హైదరాబాద్‌లో అసఫ్‌జాహీ రాజ్యాన్ని స్థాపించాడు. నిజాం ఉల్‌ముల్క్ దక్కన్‌కు వచ్చినప్పుడు తన వెంట విశ్వసనీయులైన కొందరు అనుచరులను ఉత్తరాది నుంచి తీసుకొచ్చి వారిని ఇక్కడ మంత్రి పదవులు, ఉన్నత ఉద్యోగాల్లో నియమించాడు.
- వారి సంతతి దక్కన్‌లో స్థిరపడిపోయింది. తదుపరి 5వ నిజాం అఫ్జల్ ఉద్దౌలా కాలంలో ముల్కీ తలెత్తి ఉద్యమాలు ప్రారంభమయ్యాయి.
- అసఫ్‌జాహీల కాలంలో ముల్కీ, నాన్ ముల్కీల వివాదాలు మూడు దశలుగా జరిగాయి.

5. **ముల్కీ ఉద్యమంలో చోటుచేసుకున్న అంశాల గురించి కింది వాక్యాలను పరిశీలించండి?**
1. 1951, సెప్టెంబర్ 13న జనగామ ఎమ్మెల్యే 'ఆవాజ్' ఉర్దూ పత్రికా సంపాదకుడు అయిన సయ్యద్ అక్తర్ హుస్సేన్‌ను పీడీయాక్ట్ కింద అరెస్టు చేశారు
2. 1951, సెప్టెంబర్ 6న ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హైదరాబాద్ పర్యటన సమయంలో ప్రసంగిస్తూ 'ప్రస్తుతం సమస్య న్యాయ విచారణలో ఉన్నందున తాను ఏమీ వ్యాఖ్యానించను' అని పేర్కొన్నాడు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ** – ముల్కీ ఉద్యమంలో చోటుచేసుకున్న అంశాలు
- 1952, సెప్టెంబర్ 13న జనగామ ఎమ్మెల్యే ఆవాజ్ ఉర్దూ పత్రిక సంపాదకుడు అయిన సయ్యద్ అక్తర్ హుస్సేన్‌ను పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేశారు.
- 1952, సెప్టెంబర్ 11న విశాలాంధ్ర దినపత్రికలో వీడీ దేశ్‌పాండే, బీకే ధాగే రాజాబహద్దూర్ ఒక ప్రకటన చేస్తూ ముల్కీ సమస్య రాజకీయ, మత సమస్య కాదని, ఇది ఒక ఆర్థిక సమస్య, నిరుద్యోగుల సమస్య అని, నాన్-ముల్కీలను ఉద్యోగాల నుంచి తొలగించి వారి స్థానాల్లో ముల్కీలను నియమించాలని పేర్కొన్నారు.
- 1952, సెప్టెంబర్ 26న ప్రధాని నెహ్రూ హైదరాబాద్ పర్యటన సమయంలో ప్రసంగిస్తూ ప్రస్తుతం సమస్య న్యాయ విచారణలో ఉన్నందున తాను ఏమీ వ్యాఖ్యానించనని పేర్కొన్నాడు. .

6. **జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి కమిటీ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1952, సెప్టెంబర్ 9న రాష్ట్ర హోంశాఖ సిటీ కాలేజీ ఉస్మానియా ఆస్పత్రుల వద్ద జరిగిన పోలీస్ కాల్పులపై విచారించడానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పింగళి జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది
2. 1952, డిసెంబర్ 18న కమిటీ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ – జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి కమిటీ**
- 1952, సెప్టెంబర్ 9న రాష్ట్ర హోంశాఖ సిటీ కాలేజీ, ఉస్మానియా ఆస్పత్రుల వద్ద జరిగిన పోలీస్ కాల్పులపై విచారించడానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
- 1952, సెప్టెంబర్ 19 నుంచి కమిటీ విచారణను ప్రారంభించింది. కమిటీకి అడ్వకేట్ జనరల్ – రాజారాం అయ్యర్ సహకారం అందించారు.
- కమిటీ విచారణకు హాజరైన వారు – నవాబ్ అస్కర్ యార్ జంగ్, అతావుర్ రహమాన్, డీ ఎం దేశ్‌ముఖ్, ఓంకార్ ప్రసాద్, ఎంఆర్ సక్సేనా, గులాం పంజతన్, బూర్గుల రామకృష్ణారావు, శివకుమార్ లాల్, ఉద్యమంతో సంబంధం ఉన్న మరికొంతమందిని విచారణ చేయడం జరిగింది.
- 1952, డిసెంబర్ 28న కమిటీ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది.

7. **1952, సెప్టెంబర్ 7న ముల్కీ నిబంధనల అమలు పరిశీలన కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ సంఘంలోని సభ్యులు కాని వారు?**
1. కొండా వెంకట రంగారెడ్డి (ఎక్సైజ్ శాఖ మంత్రి)
2. పూల్‌చంద్ గాంధీ (విద్యాశాఖ మంత్రి)
3. మెహదీ నవాజ్ జంగ్ (పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి)
4. డా. జీఎస్ మెల్కోటే (ఆర్థిక శాఖ మంత్రి)
ఎ) 1, 2, 3 బి) 1, 2, 4
సి) 2, 3, 4 డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ** – 1952, సెప్టెంబర్ 7న, ముల్కీ నిబంధనల అమలు, పరిశీలన కోసం ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. సంఘంలోని సభ్యులు నలుగురు
1. కొండా వెంకట రంగారెడ్డి (ఎక్సైజ్ శాఖ మంత్రి)
2. పూల్‌చంద్ గాంధీ (విద్యాశాఖ మంత్రి)
3. మెహదీ నవాజ్ జంగ్ (పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి)
4. డా. జీ ఎస్ మెల్కొటే (ఆర్థిక శాఖ మంత్రి)
- ఈ ఉపసంఘం అప్పటికి అమలవుతున్న ముల్కీ నిబంధనలను పూర్తిగా పరిశీలించి వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

8. **సిటీ కాలేజీ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1.1952, సెప్టెంబర్ 1న హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శివకుమార్ లాల్ ప్రభుత్వ ఆదేశానుసారం ఒక ప్రకటన చేస్తూ 'ముల్కీ ఉద్యమంలో' విధ్వంసకర చర్యలు జరుగుతున్నాయి. ఈ విధ్వంసకర చర్యల్లో పాల్గొనేవారిపై పోలీసు కఠిన చర్యలు తీసుకుంటారని.. విద్యార్థులెవరూ కూడా ఉద్యమంలో పాల్గొనకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, స్కూళ్లు, కాలేజీ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.
2. 1952, సెప్టెంబర్ 2న పోలీస్ కమిషనర్ సిటీ పోలీస్ చట్టం సెక్షన్ 25 ప్రకారం ఊరేగింపులు, సభలు, సమావేశాలపై నిషేధం విధించాడు. అయితే సిటీ కాలేజీ విద్యార్థులు ఈ నిషేధాజ్ఞలు పట్టించుకోకుండా సమ్మెను కొనసాగిస్తూ ఊరేగింపు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 1, 2 సరైనవి
సి) 2 సరైనది డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : ఎ**

**వివరణ** – 1952, సెప్టెంబర్ 1న హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శివకుమార్ లాల్ ప్రభుత్వ ఆదేశానుసారం ఒక ప్రకటన చేస్తూ 'ముల్కీ ఉద్యమంలో' విధ్వంసకర చర్యలు జరుగుతున్నాయి. ఈ విధ్వంసకర చర్యల్లో పాల్గొనేవారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని.. విద్యార్థులెవరూ ఉద్యమంలో పాల్గొనకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, స్కూళ్లు, కాలేజీ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.
- 1952, సెప్టెంబర్ 2న పోలీస్ కమిషనర్ ఇచ్చిన ప్రకటనను లక్ష్యపెట్టని విద్యార్థులు హైదరాబాద్‌లోని అనేక ప్రదేశాల్లో ర్యాలీలు నిర్వహించారు. పోలీసులు వీరిపై లాఠీచార్జీ చేశారు. 1952. సెప్టెంబర్ 3న పోలీస్ కమిషనర్ సిటీ పోలీస్ చట్టం సెక్షన్ 22 ప్రకారం ఊరేగింపులు, సభలు, సమావేశాలపై నిషేధం విధించాడు. అయితే సిటీ కాలేజీ విద్యార్థులు ఈ నిషేధాజ్ఞలు పట్టించుకోకుండా సమ్మెను కొనసాగిస్తూ ఊరేగింపు నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. సిటీ కాలేజీ ప్రిన్సిపల్ డా. రాంలాల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల గురించి విద్యార్థులను హెచ్చరించారు. కానీ విద్యార్థులు అతని హెచ్చరికలను లెక్క చేయలేదు.
- ఈ విషయం తెలుసుకున్న కమిషనర్ పోలీస్ బృందాలను సిటీ కాలేజీ చుట్టూ మోహరించారు. దీంతో విద్యార్థుల్లో పట్టుదల పెరిగి నాన్ ముల్కీలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బయటకు వచ్చారు. వీరిని పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా విద్యార్థులు పోలీసులపైకి రాళ్లు విసిరారు. దీనికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎడ్‌సిల్‌లో...
**మినీరత్న కంపెనీ ఎడ్‌సిల్ (ఇండియా) లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **పోస్టులు:** పీజీటీ
- **సబ్జెక్టులు:** మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఐసీటీ/కంప్యూటర్ సైన్స్/ఐటీ
- ఈ ఖాళీలు రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్ పరిధిలోని స్కూల్స్‌లో ఉన్నాయి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 14
- **వెబ్‌సైట్:** www.edcilindia.co.in

### ఐఐటీలో...
**ఇండోర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ ఇంజినీర్, జూనియర్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 30
- **వెబ్‌సైట్:** https://www.iiti.ac.in


### ఎన్ఐఎస్‌లో...
**చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిద్ధా (ఎన్ఐఎస్)లో కాంట్రాక్ట్/పార్ట్‌టైం ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, సర్జికల్ స్పెషలిస్ట్, యోగా టీచర్, ఆప్తాల్మాలజిస్ట్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీ:** జనవరి 22
- **వెబ్‌సైట్:** https://nischennai.org

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్-1 : జనరల్ ఎస్సే, గ్రూప్-డి: చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కెల్విన్ స్కేలు ప్రకారం నీరు మరిగే ఉష్ణోగ్రత?

## గ్రూప్-డి ప్రత్యేకం
## ఫిజిక్స్



1. **కృత్రిమ వర్షాన్ని సృష్టించడానికి వాడే సమ్మేళనం?**
1. సోడియం క్లోరైడ్
2. పొటాషియం అయోడైడ్
3. సిల్వర్ అయోడైడ్
4. అమ్మోనియం క్లోరైడ్
2. **అగ్గిపుల్ల తల భాగం పొటాషియం క్లోరైడ్‌తో పాటు ఏ పదార్థ మిశ్రమాలతో పూత పూస్తారు?**
1. అల్యూమినియం ట్రైక్లోరైడ్
2. యాంటిమోనీ ట్రైసల్ఫైడ్
3. బిస్మత్ నైట్రైడ్
4. అల్యూమినియం ఫాస్ఫేట్
3. **వాటర్ గ్లాస్ అనే రసాయన మిశ్రమాన్ని ఏమంటారు?**
1. సోడియం సిలికేట్
2. అల్యూమినియం సిలికేట్
3. జింక్ సిలికేట్
4. కాల్షియం సిలికేట్
4. **రబ్బరు వల్కనీకరణంలో ఏ రసాయనం కలుపుతారు?**
1. క్లోరిన్ 2. ఓజోన్
3. సల్ఫర్ 4. ఫాస్ఫరస్
5. **పాలు దేని కొల్లాయిడ్ ద్రావణం?**
1. కొవ్వులో నీరు విక్షేపణ చెంది ఏర్పడింది
2. నీటిలో కొవ్వు విశ్లేషణ చెందడం వల్ల ఏర్పడింది
3. కొవ్వులో మాంసకృత్తులు విక్షేపణ చెందగా ఏర్పడింది
4. మాంసకృత్తుల్లో కొవ్వు విక్షేపణ చెందగా ఏర్పడింది
6. **ఆడియో టేపులు దేనితో పూత పూయబడి ఉంటాయి?**
1. అల్యూమినియం ఆక్సైడ్
2. సిల్వర్ అయోడైడ్
3. ఫెర్రిక్ ఆక్సైడ్
4. పొటాషియం నైట్రేట్
7. **సముద్రపు నీటి నుంచి ఉప్పును తొలగించి మంచినీరుగా మార్చడంలో వాడే ప్రక్రియ?**
1. ఆస్మోసిస్
2. ప్రతిలోమ ఆస్మోసిస్ (రివర్స్ ఆస్మోసిస్)
3. విద్యుత్ విశ్లేషణ (ఎలక్ట్రోలైసిస్)
4. విద్యుత్ కణ సంచలనం (ఎలక్ట్రో ఫోరెసిస్)
8. **నాన్‌స్టిక్ వంట ప్రాతలు దేనితో పూత పూయబడి ఉంటాయి?**
1. పాలీవినైల్ క్లోరైడ్
2. పాలినెట్రా ఫ్లోరో ఎథిలీన్
3. పాలీ ఎథిలీన్
4. పాలీ యూరిథేన్
9. **సహజ రబ్బరు అనేది?**
1. జెల్ 2. ఘన ద్రావణం
3. పాలీమర్ 4. కొల్లాయిడ్
10. **ఇళ్లలో వాడే విద్యుత్ బల్బులోని తంతువు (ఫిలమెంట్)?**
1. నికెల్ 2. నిక్రోమ్
3. టంగ్‌స్టన్ 4. కాపర్ (రాగి)
11. **గోబర్ గ్యాస్‌లోని వాయువు?**
1. బ్యూటేన్ 2. ప్రొపేన్
3. మీథేన్ 4. హెక్సేన్
12. **విద్యుత్ సాధనాల్లో విద్యుత్ నిరోధకంగా వాడే మైకా ప్రధానంగా?**
1. అల్యూమినియం సిలికేట్
2. మెగ్నీషియం సిలికేట్
3. కాల్షియం సిలికేట్
4. సోడియం సిలికేట్
13. **22 క్యారెట్ల బంగారంలో ఉండే రాగి భార శాతం?**
1. 12.85 శాతం 2. 10.8 శాతం
3. 9.4 శాతం 4. 8.4 శాతం
14. **విటమిన్ బీ12 లో గల లోహ అయాను ఏది?**
1. కోబాల్ట్ 2. జింకు
3. మెగ్నీషియం 4. ఇనుము (ఐరన్)
15. **ఆరోగ్యవంతుడైన మానవుని రక్తపు pH (ఉదజని సూచిక) ఎంత?**
1. 13.0 2. 7.4
3. 4.8 4. 0.0
16. **ఇత్తడి ఏయే లోహాల మిశ్రమం?**
1. రాగి, నికెల్ 2. రాగి, జింక్
3. రాగి, అల్యూమినియం
4. రాగి, మాంగనీస్
17. **కింది వాటిలో పరమాణు సంఖ్య, పరమాణు బరువు ఒకే విధంగా ఉండే మూలకం?**
1. హైడ్రోజన్ 2. హీలియం
3. ఆక్సిజన్ 4. నైట్రోజన్
18. **రిఫ్రిజిరేటర్‌లో చల్లదనాన్ని కలిగించే ప్రక్రియలో ఏ రసాయనం ఉపయోగిస్తారు?**
1. రేడాన్ 2. ఫ్రీయాన్
3. సోడియం 4. ఫ్లోరిన్
19. **పాలు కింది వాటిలో దేనికి ఉదాహరణ?**
1. విలంబనం 2. జెల్
3. రసాయనం 4. నురగ
20. **వెనిగర్ దేని సజల ద్రావణం?**
1. ఆక్జాలిక్ ఆమ్లం 2. సిట్రిక్ ఆమ్లం
3. అసిటిక్ ఆమ్లం
4. హైడ్రోక్లోరిక్ ఆమ్లం
21. **ఆవుపాలు కొద్దిగా పసుపు రంగులో ఉండటానికి కారణం?**
1. జాంథోఫిల్ 2. రైబోఫ్లెవిన్
3. రెటినాల్ 4. కెరోటిన్
22. **నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉన్న స్థలం?**
1. నాగపూర్ 2. జంషెడ్‌పూర్
3. కటక్ 4. రాంచీ
23. **సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉన్న స్థలం?**
1. వెస్ట్ బెంగాల్ 2. ఒడిశా
3. గుజరాత్ 4. ఆంధ్రప్రదేశ్
24. **ఆహారంలో అయోడిన్ లోపం వల్ల సంభవించేది?**
1. మహాకాయం 2. జడవామనుడు
3. విస్తరించిన అవటు గ్రంథి
4. మహాసిర
25. **ఏ ఔషధం/ మందును మలేరియా నిర్మూలన వ్యాప్తిని అరికట్టడానికి ఉపయోగిస్తారు?**
1. హెటరోజిన్ 2. క్లోరోక్విన్
3. పైపర్ జిన్ 4. రిసోరిసినాల్
26. **మంచి విద్యుత్ వాహకమైన ఒకే ఒక లోహం?**
1. గ్రాఫైట్ 2. ఫాస్ఫరస్
3. సల్ఫర్ 4. హైడ్రోజన్
27. **పరారుణ కిరణాల ఆచూకీ తెలిపిన మొదటి వ్యక్తి?**
1. హర్షెల్ 2. రాలీ
3. హ్యూగెన్స్ 4. మాక్స్‌వెల్
28. **రేడియో ధార్మికత కింది వాటిలో దేని ధర్మం?**
1. x– కిరణాలు
2. అతినీలలోహిత కాంతి
3. పరమాణు కేంద్రకం
4. ఉత్తేజిత ఎలక్ట్రాన్స్
29. **భారీ యంత్రాల్లో స్నేహకముగా దేన్ని ఉపయోగిస్తారు?**
1. సల్ఫర్ 2. బాక్సైట్
3. గ్రాఫైట్ 4. ఫాస్ఫరస్
30. **రసాయనికంగా వంటసోడ అంటే?**
1. బేకర్స్ ఈస్ట్
2. కాల్షియం ఫాస్ఫేట్
3. సోడియం బైకార్బోనేట్
4. సోడియం క్లోరైడ్
31. **వాయువు సాధారణ నమూనాలో కలిగి ఉండని వాయువు ఏది?**
1. క్లోరిన్ 2. నియాన్
3. హీలియం 4. కార్బన్ డై ఆక్సైడ్
32. **ఎరువుల్లో ఉండని మూలకం ఏది?**
1. ఫాస్ఫరస్ 2. నైట్రోజన్
3. హైడ్రోజన్ 4. క్లోరిన్
33. **కెల్విన్ స్కేలు ప్రకారం నీరు మరిగే ఉష్ణోగ్రత?**
1. 273 కె 2. 373 కె
3. 100 కె 4. 212 కె
34. **పచ్చని పండును కృత్రిమంగా పక్వీకరణం చేయడానికి ఉపయోగించే వాయువు?**
1. ఈథేన్ 2. ఎథిలీన్
3. ఎసిటిలీన్ 4. కార్బన్ డై ఆక్సైడ్
35. **సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎక్కడ ఉంది?**
1. లక్నో 2. బెంగళూరు
3. అహ్మదాబాద్ 4. హైదరాబాద్
36. **ప్లాస్టిక్ టేప్ రికార్డర్ టేప్‌లపై పూతగా పూసే పదార్థం ఏది?**
1. మెగ్నీషియం ఆక్సైడ్
2. జింక్ ఆక్సైడ్
3. ఐరన్ సల్ఫేట్ 4. ఐరన్ ఆక్సైడ్
37. **టైఫాయిడ్‌కి సర్వసాధారణంగా ఉపయోగించే మందు?**
1. సల్ఫాడ్రగ్ 2. క్లోరో మైసిటీన్
3. క్లోరోక్విన్ 4. ఆస్కార్బిక్ యాసిడ్
38. **మొదటి సారిగా కృత్రిమంగా తయారు చేసిన జీవ సమ్మేళనం?**
1. మీథేన్ 2. బెంజీన్
3. గ్లూకోజ్ 4. యూరియా
39. **కృత్రిమ సిల్క్‌ను ఏ విధంగా పిలుస్తారు?**
1. నైలాన్ 2. రేయాన్
3. డెక్రాన్ 4. ఫైబర్‌గ్లాస్
40. **ఇనుము దేని నుంచి ఎక్కువగా లభిస్తుంది?**
1. లోహభరితమైన ఉల్కలు
2. ఇనుప పైరైట్స్
3. మాగ్నటైట్ 4. హిమటైట్
41. **సాధారణంగా అల్యూమినియం ఏ రూపంలో లభిస్తుంది?**
1. ఫైరైట్ 2. బాక్సైట్
3. ఇల్మనైట్ 4. ప్యూర్‌మెటల్
42. **టమాటా పండ్లకు వాటి రంగు వేటి వల్ల వస్తుంది?**
1. ఆంతోసయనిన్స్ 2. ఫ్లేవ నాయిడ్స్
3. ఫ్లేవాగ్స్ 4. కెరోటి నాయిడ్స్
43. **భారీ యంత్రాల్లో కందెనగా దేన్ని వాడతారు?**
1. గ్రాఫైట్ 2. బాక్సైట్
3. సల్ఫర్ 4. భాస్వరం
44. **సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ డయాగ్నోస్టిక్స్ ఎక్కడ ఉంది?**
1. బెంగళూరు 2. హైదరాబాద్
3. న్యూఢిల్లీ 4. జంషెడ్‌పూర్
45. **కృత్రిమ గర్భోత్పత్తికి ఉపయోగించే రేతస్సును ఎక్కడ భద్రపరుస్తారు?**
1. ద్రవ నైట్రోజన్‌లో
2. మంచుగడ్డలో
3. ద్రవ ఆక్సిజన్‌లో
4. ద్రవ కార్బన్ డై ఆక్సైడ్‌లో
46. **ఆమ్లాలన్నింటిలో తప్పనిసరిగా ఉండే మూలకం?**
1. గంధకం 2. హైడ్రోజన్
3. క్లోరిన్ 4. ఆక్సిజన్
47. **మానవ శరీరంలో అత్యంత ఎక్కువగా ఉండే లోహం ఏది?**
1. ఇనుము 2. సోడియం
3. కాల్షియం 4. మెగ్నీషియం
48. **ఒక ద్రవ రూప లోహం?**
1. పాదరసం 2. అల్యూమినియం
3. సోడియం 4. కాడ్మియం
49. **బేకింగ్ సోడా రసాయన నామం?**
1. సోడియం కార్బోనేట్
2. సోడియం బై కార్బోనేట్
3. కాల్షియం కార్బోనేట్
4. సోడియం థయోసల్ఫేట్
50. **అగ్నిమాపక నిరోధకంలో వాడే గ్యాస్?**
1. కార్బన్ మోనాక్సైడ్
2. కార్బన్ డై ఆక్సైడ్
3. హైడ్రోజన్
4. సల్ఫర్ డై ఆక్సైడ్
51. **వెనిగర్ అంటే?**
1. పిక్రిక్ యాసిడ్
2. ఆక్జాలిక్ యాసిడ్
3. అసిటిక్ యాసిడ్
4. సల్ఫర్ ఆక్సైడ్
52. **సముద్ర జలంలో వ్యాపార సరళిలో పొందే మెరిసే అలోహ మూలకం?**
1. సోడియం 2. క్లోరిన్
3. అయోడిన్ 4. పొటాషియం
53. **అధిక స్తరణీయ లోహం?**
1. ప్లాటినం 2. వెండి
3. ఇనుము 4. బంగారం
54. **చల్లని నీటిలో తీవ్రంగా చర్య జరిపే లోహం ఏది?**
1. కాల్షియం 2. సోడియం
3. మెగ్నీషియం 4. పొటాషియం
55. **గ్లోబల్ వార్మింగ్ గురించి చర్చించడానికి 1997లో ప్రపంచ పర్యావరణ సదస్సు ఎక్కడ జరిగింది?**
1. స్టాక్‌హోమ్ 2. పారిస్
3. రియోడిజనీరో 4. క్యోటో
56. **మానవ మూత్రపిండాల్లో ఏర్పడే రాళ్లలో కనిపించే ప్రధాన రసాయన సమ్మేళనం ఏది?**
1. యూరిక్ ఆమ్లం
2. కాల్షియం కార్బోనేట్
3. కాల్షియం ఆక్సలేట్
4. కాల్షియం సల్ఫేట్
57. **సరిహద్దుల్లో అక్రమ రవాణా అంశాల్లో ఒకటైన 'యెల్లోకేక్' అంటే?**
1. హెరాయిన్ ముడి రూపం
2. కొకైన్ ముడి రూపం
3. యురేనియం ఆక్సైడ్
4. శుద్ధి చేయని బంగారం
58. **రేడియేషన్ థెరపీలో కోబాల్ట్-60ని ఉపయోగించడానికి కారణం అది వెలువరిచే...?**
1. ఆల్ఫా కిరణాలు 2. బీటా కిరణాలు
3. గామా కిరణాలు 4. ఎక్స్– కిరణాలు
59. **రిఫ్రిజిరేటర్లలో శీతలీకరణిగా దేన్ని ఉపయోగిస్తారు?**
1. ద్రవ $co_2$ 2. ద్రవ $n_2$
3. ద్రవ $NH_3$
4. అతిగా చల్లార్చిన నీరు
60. **పదార్థం నాలుగో దశ?**
1. సూపర్ ద్రవం 2. ప్లాస్మా
3. ద్రవ స్ఫటికాలు
4. వాయువులో తేలియాడే చిన్న చిన్న ముక్కలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2. 2 | 3. 1 | 4. 3 |
| 5. 2 | 6. 3 | 7. 2 | 8.2 |
| 9.3 | 10.3 | 11.3 | 12.1 |
| 13.4 | 14.1 | 15.2 | 16.2 |
| 17.1 | 18. 2 | 19.1 | 20.3 |
| 21.2 | 22.1 | 23.3 | 24.3 |
| 25.2 | 26.1 | 27.1 | 28.3 |
| 29.3 | 30.3 | 31.1 | 32.4 |
| 33.2 | 34.2 | 35.1 | 36.4 |
| 37.2 | 38.4 | 39.2 | 40.4 |
| 41.2 | 42.4 | 43.1 | 44.2 |
| 45.1 | 46.2 | 47.3 | 48.1 |
| 49.2 | 50.2 | 51.3 | 52.3 |
| 53.4 | 54.2 | 55.4 | 56.3 |
| 57.3 | 58.3 | 59.3 | 60.2 |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..